# "కన్నె పాటలు"

- శ్రీ రాయప్రోలు సుబ్బారావు

## ఉయ్యాల

ఉదయంబాయెను - ఉర్వియంతయును
ఉల్లాసింపగ ఉయ్యాలో
ఊపుల రాపుల ఉయ్యాలో

చీకటి కోకల చెంగులు చిరిగిన
సిగ్గఱి పోయెను ఉయ్యాలో ఊపుల.

మధుర సరస్సుల మాసిన తమ్ములు
ఉల్లసిల్లినవి ఉయ్యాలో ఊపుల.

శిశువుల పగిదిని చిఱుత పయ్యెరలు
అలనల ప్రాకెడి ఉయ్యాలో ఊపుల.

చేపిన పొదుగుల నోపలేక అం
బాయను గోవులు ఉయ్యాలో ఊపుల.

కల కూజితముల పిలపిల లేచెను
ఎల శకుంతలములు ఉయ్యాలో ఊపుల.

కొమ్మలు తీగెలు కమ్మని పువ్వుల
సిగల ధరించెను ఉయ్యాలో ఊపుల.

తూర్పు పడమరల తోడపుట్టువుల
చెట్టలు పట్టే ఉయ్యాలో
పట్టు సూత్రముల ఉయ్యాలో
ఊపుల రాపుల ఉయ్యాలో.

శ్రీ రాయప్రోలు సుబ్బారావు గారు "కన్నె పాటలు" అని ఒక అద్భుతమయిన గేయ రచన చేసారు. అందులోని పాటలు ఒకటొకటిగా మీ ముందుకు తీసుకుని రావాలి అని ఈ చిరు ప్రయత్నం.

ఎక్కడయినా తప్పులు ఉంటే సరిదిద్దమని కోరుతూ, ఈ పాటలు ఇక్కడ ప్రచురించటానికి అభ్యంతరాలు ఉన్నచో తప్పక తెలియచెయ్యమని విన్నపము. ఇలా ప్రచురించటం వల్ల కలిగిన అసౌకర్యానికి క్షమాపణలతో ఈ ప్రతి ఇక్కడి నుంచి తొలగించబడుతుంది అని విన్నవించుకుంటున్నాను.

పీటి కాపీ రైటు సంగతి నాకు తెలియదు, కానీ మన తెలుగు వారందరికీ, అడుగడుగునా అద్భుతమయిన రచనా సౌందర్యం ఉట్టిపడుతూన్న ఈ అచ్చ తెనుగు పాటలు చేరువ అవ్వాలి అనే ఉద్దేశ్యంతో మొదలుపెట్టిన ఈ చిరు ప్రయత్నానికి మీ వంటి సహృదయుల నుంచి సహకారం ఉంటుంది అని ఆశిస్తూ

భవదీయుడు

వంశీ

Keywords: SrI rAyaprOlu subbarAo gAri rachanalu, rAyaprOlu subba rAo, telugu lO kanne pATalu, telugu lO pATalu, uyyAla pATa, Upula uyyAla, toorpu paDamara, kalakoojitamulu, podugulu, madhura sarassulu, kOka, urvi, SiSuvu